వాస్తవాలు పలుకు DD9 వార్త
తెలుగు దినపత్రిక
బుధవారం 20-05-2026

## ఐటిఐ ఆన్‌లైన్ అడ్మిషన్లకు శ్రీకారం

- ప్రభుత్వ ఐ టి ఐ మణుగూరు నందు ఆన్‌లైన్ అడ్మిషన్లకు శ్రీకారం చుట్టిన ఎమ్మెల్యే పాయం వెంకటేశ్వర్లు.
- అలెక్స్ జ్ఞాపకార్థం మంచినీటి ట్యాంకు ను ప్రారంభించిన ఎమ్మెల్యే..



4



# దారిదోపిడిలా తునికాకు దోపిడి..!

## కూలీల పొట్టకొడుతున్న కాంట్రాక్టర్లు

- కట్టకు రూ.3.40 మాత్రమే చెల్లింపు
- కనీసం రూ.4.50 ఇవ్వాలని డిమాండ్
- గిరిజన సంఘాలు, సీపీఎం ఆందోళన హెచ్చరిక
- అడవంతా తిరిగినా గిట్టుబాటు లేదు
- తునికాకు కూలీల ఆవేదన వ్యక్తం
- కాటాపురం ఏరియాలో మరింత తక్కువ ధరలు
- "కాంట్రాక్టర్లు చెప్పిందే చేస్తున్నాం"
- అకాల వర్షా లతో తడిసిపోతున్న కట్టలు

2

- పట్టించుకోని ఫారెస్ట్ అధికారులు
- కళ్లాల్లో నల్లబడుతున్న తునికాకు



అడవిని నమ్ముకుని జీవించే గిరిజన కూలీలకు ఈసారి తునికాకు సీజన్ ఆశించిన ఉపాధిని ఇవ్వకుండా దోపిడికి వేదికగా మారిందన్న ఆరోపణలు వెల్లువెత్తుతున్నాయి. అడవంతా తిరిగి ప్రాణాలకు తెగించి తునికాకు సేకరిస్తున్న కూలీలకు కట్టకు కేవలం రూ.3.40 మాత్రమే చెల్లించడం తీవ్ర అన్యాయమని కూలీలు ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. కనీసం రూ.4 నుంచి రూ.4.50 వరకు చెల్లించాలని గిరిజన సంఘాలు, సీపీఎం నాయకులు డిమాండ్ చేస్తున్నారు.

ఏటూరునాగారం క్రైం, మే 19,(డీడీ9 వార్త):

## వర్షాకాలంలోనే రైతులకు సాగునీరు అందించాలి

**ప్రతి ఎకరానికి రెండు పంటలకు సాగునీరు లక్ష్యం**

**గండి రామారం ఎత్తిపోతల పథకం పనులపై ఎమ్మెల్యే ఆగ్రహం**



2

## బస్తర్ అడవుల్లో బయటపడిన భారీ డంప్

- పక్కా సమాచారంతో కూంబింగ్ లో వెలుగులోకి
- లొంగిపోయిన మావోయిస్టుల సమాచారమా..?
- అడవిలో తవ్వగా భారీ గుంత బయటపడింది
- ఆధునిక తుపాకులు, రాకెట్ లాంచర్లు స్వాధీనం

3





# వర్షా కాలంలోనే రైతులకు సాగునీరు అందించాలి : కడియం శ్రీహరి

- ప్రతి ఎకరానికి రెండు పంటలకు సాగునీరు లక్ష్యం
- గండి రామారం ఎత్తిపోతల పథకం పనులపై ఎమ్మెల్యే ఆగ్రహం
- లిఫ్ట్-1 పనులను క్షేత్రస్థాయిలో పరిశీలించిన ఎమ్మెల్యే కడియం శ్రీహరి

**జనగామ మే 19 (డిడి 9వార్త ) బ్యూరో**

స్టేషన్ ఘనపూర్ నియోజకవర్గం చిల్పూర్ మండలం లింగంపల్లి గ్రామ శివారులోని గండి రామారం ఎత్తిపోతల పథకంలోని లిఫ్ట్ 1 పంప్ హౌస్ నిర్మాణ పనులను మాజీ ఉప ముఖ్యమంత్రి, స్టేషన్ ఘనపూర్ ఎమ్మెల్యే కడియం శ్రీహరి క్షేత్రస్థాయిలో పరిశీలించారు.ఈ సందర్భంగా పనుల పురోగతిపై అసంతృప్తి వ్యక్తం చేసిన ఎమ్మెల్యే, సబ్ స్టేషన్ నిర్మాణం లేకుండా పంప్ హౌస్ ఎలా పనిచేస్తుందని అధికారులను ప్రశ్నించారు. అధికారులు, కాంట్రాక్టర్లు అలసత్వం వీడి పనులను వేగవంతం చేయాలని ఆదేశించారు.లిఫ్ట్ 1కు సంబంధించిన సివిల్, ఎలక్ట్రికల్, పైప్‌లైన్, అప్రోచ్ ఛానల్ పనులను నిర్దిష్ట గడువులోగా పూర్తి చేసేలా ప్రత్యేక షెడ్యూల్



రూపొందించాలని సూచించారు. ఎట్టి పరిస్థితుల్లోనూ జులై 31లోగా పనులు పూర్తి చేసి ఈ వర్షాకాలంలోనే చిల్పూర్, వేలేరు మండలాల రైతులకు సాగునీరు అందించాలని స్పష్టం చేశారు.నియోజకవర్గంలోని ప్రతి ఎకరానికి రెండు పంటలకు సాగునీరు అందించడమే తన తొలి ప్రాధాన్యత అని ఎమ్మెల్యే కడియం శ్రీహరి తెలిపారు.





# రైతుల సమస్యలపై ఎస్పీ ప్రత్యేక దృష్టి..!

- కొనుగోలు కేంద్రాల పరిశీలన.. లారీలు పంపించాలని ఆదేశాలు
- అధిక తూకం, తరుగు పేరిట మోసం చేస్తే కఠిన చర్యల హెచ్చరిక

**ఏటూరునాగారం క్రైం,మే 19,( డీడీ9 వార్త):**

రైతుల సమస్యలపై ములుగు జిల్లా ఎస్పీ ప్రత్యేక దృష్టి సారించారు. గత 15 రోజులుగా ధాన్యం కొనుగోలు కేంద్రాల్లో నిల్వలు పేరుకుపోయి, లారీలు రాక రైతులు తీవ్ర ఇబ్బందులు పడుతున్నారన్న సమాచారం అందడంతో జిల్లా ఎస్పీ కేకన్ స్వయంగా రంగంలోకి దిగారు.జంగాలపల్లి నుంచి మారుమూల గ్రామాల దాకా పలు ధాన్యం కొనుగోలు కేంద్రాలను సందర్శించిన ఎస్పీ, రైతులతో నేరుగా మాట్లాడి సమస్యలను తెలుసుకున్నారు. అనంతరం రైస్ మిల్లులను పరిశీలించి యజమానులతో సమావేశమయ్యారు.క్వింటాకు అధిక తరుగు తీసి రైతులను నష్టపరిస్తే చట్టరీత్యా కఠిన చర్యలు తప్పవని హెచ్చరించారు. అక్రమాలు బయటపడితే మిల్లులను సీజ్ చేయడానికైనా వెనుకాడబోమని స్పష్టం చేశారు. ప్రతి మండలంలోని ఎస్సైలు వెంటనే ధాన్యం కేంద్రాలకు అవసరమైన లారీలను పంపించాలని ఆదేశాలు జారీ చేశారు. దీంతో పోలీసులు రంగంలోకి దిగి లారీలను పంపించడంతో కొంత మేర రైతులకు ఊరట లభించింది. తాడ్వాయి ఎస్సై జగదీష్ తన సిబ్బందితో కలిసి పలు కేంద్రాలకు రెండు లారీల చొప్పున పంపించగా, మేడారం ఎస్సై కమలాకర్ కూడా లారీలను సమకూర్చేందుకు చర్యలు చేపట్టారు. లారీల కొరత కారణంగా రైతులు రోజులు తరబడి కళ్లాల వద్దే కాపలా కాస్తున్న పరిస్థితిని ఎస్పీ గుర్తించి వెంటనే స్పందించినట్లు తెలుస్తోంది. రైతుల సమస్యలను కలెక్టర్ దృష్టికి కూడా తీసుకెళ్లినట్లు సమాచారం. ప్రతి గ్రామాన్ని సందర్శిస్తూ రైతుల ఇబ్బందులను పరిష్కరించడమే లక్ష్యంగా అధికారులు పనిచేయాలని ఎస్పీ సూచించినట్లు తెలుస్తోంది. పోలీసుల జోక్యంతో నిలిచిపోయిన ధాన్యం రవాణా కదలికలోకి రావడంతో రైతులు కొంత ఉపశమనం వ్యక్తం చేస్తున్నారు.

# దారిదోపిడిలా తునికాకు దోపిడి..!

- కూలీల పొట్టకొడుతున్న కాంట్రాక్టర్లు
- కట్టకు రూ.3.40 మాత్రమే చెల్లింపు
- కనీసం రూ.4.50 ఇవ్వాలని డిమాండ్
- గిరిజన సంఘాలు, సీపీఎం ఆందోళన హెచ్చరిక
- అడవంతా తిరిగినా గిట్టుబాటు లేదు
- తునికాకు కూలీల ఆవేదన వ్యక్తం
- కాటాపురం ఏరియాలో మరింత తక్కువ ధరలు
- “కాంట్రాక్టర్లు చెప్పిందే చేస్తున్నాం”
- అకాల వర్షా లతో తడిసిపోతున్న కట్టలు
- కళ్లాల్లో నల్లబడుతున్న తునికాకు
- పట్టించుకోని ఫారెస్ట్ అధికారులు

**ఏటూరునాగారం క్రైం, మే 19,(డీడీ9 వార్త):**

అడవిని నమ్ముకుని జీవించే గిరిజన కూలీలకు ఈసారి తునికాకు సీజన్ ఆశించిన ఉపాధిని ఇవ్వకుండా దోపిడికి వేదికగా మారిందన్న ఆరోపణలు వెల్లువెత్తుతున్నాయి. అడవంతా తిరిగి ప్రాణాలకు తెగించి తునికాకు సేకరిస్తున్న కూలీలకు కట్టకు కేవలం రూ.3.40 మాత్రమే చెల్లించడం తీవ్ర అన్యాయమని కూలీలు ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. కనీసం రూ.4 నుంచి రూ.4.50 వరకు చెల్లించాలని గిరిజన సంఘాలు, సీపీఎం నాయకులు డిమాండ్ చేస్తున్నారు.

తునికాకు ఈసారి లేతగా, నాణ్యంగా వచ్చినప్పటికీ కూలీలకు మాత్రం గిట్టుబాటు ధర దక్కడం లేదని బాధితులు చెబుతున్నారు. ఒకో ఇంటి నుంచి రూ.600 నుంచి రూ.1500 వరకు ఆకులు సేకరిస్తున్నప్పటికీ, కుటుంబంలో ఇద్దరు లేదా ముగ్గురు కలిసి రోజంతా అడవుల్లో తిరిగి పనిచేయాల్సి వస్తోందని తెలిపారు.





కాటాపురం ప్రాంతంలో మరింత తక్కువ ధరలు చెల్లిస్తున్నారని కూలీలు ఆరోపిస్తున్నారు. కట్టదారులను ప్రశ్నిస్తే “కాంట్రాక్టర్లు చెప్పినట్లే చేయాలి, మా చేతుల్లో ఏమీ లేదు” అని సమాధానం ఇస్తున్నారని వాపోతున్నారు.

గిరిజన సంఘాలు, సీపీఎం జిల్లా నాయకులు స్పందిస్తూ కూలీల కష్టానికి తగిన గౌరవం ఇవ్వాలంటే కనీసం కట్టకు రూ.4 లేదా రూ.4.50 చెల్లించాలని డిమాండ్ చేస్తున్నారు. లేదంటే ఆందోళనలు చేపడతామని హెచ్చరిస్తున్నారు.

**కళ్లాల వైపు కన్నెత్తి చూడని ఫారెస్ట్ అధికారులు..!**

అకాల వర్షాలతో తునికాకు కళ్లాలు తడిసి నల్లబడుతున్నా ఫారెస్ట్ అధికారులు పట్టించుకోవడం లేదన్న విమర్శలు వినిపిస్తున్నాయి. రెండు మూడు రోజులకోసారి కురుస్తున్న వర్షాల వల్ల కట్టలు తడిసి ఇసుక చేరి నాణ్యత కోల్పోతున్నాయని కూలీలు చెబుతున్నారు.

బీట్ అధికారి నుంచి రేంజర్ వరకు గ్రామాల్లో పర్యటిస్తున్నప్పటికీ కళ్లాల పరిస్థితిని పరిశీలించడం లేదని ప్రజలు మండిపడుతున్నారు. తునికాకు కొనుగోలు వ్యయంలో సగం మొత్తాన్ని ప్రభుత్వం భరిస్తున్న నేపథ్యంలో ప్రభుత్వ సొమ్మును కాపాడే బాధ్యత అధికారులపై కూడా ఉందని గ్రామస్తులు అంటున్నారు.“చేయి చాపడం తప్ప కూలీలను కాపాడే ప్రయత్నం కనిపించడం లేదు” అంటూ ప్రజలు తీవ్ర అసంతృప్తి వ్యక్తం చేస్తున్నారు. తునికాకు కూలీల కష్టానికి గిట్టుబాటు ధర కల్పించి, కళ్లాలను వర్షాల నుంచి రక్షించే చర్యలు తక్షణమే చేపట్టాలని ప్రజా సంఘాలు డిమాండ్ చేస్తున్నాయి.



## ట్రాఫిక్ నిబంధనలు ఉల్లంఘించిన వారిపై కఠిన చర్యలు

- **డ్రంక్ అండ్ డ్రైవ్ కేసుల్లో జైలు శిక్ష,రూ.32 వేల జరిమానా విధింపు**

**రాజేంద్రనగర్ మే 19 డిడి 9 వార్త**

శంషాబాద్ పరిధిలోని ఆర్జీఐఏ ట్రాఫిక్ పోలీస్ స్టేషన్ అధికారులు ట్రాఫిక్ నిబంధనలు ఉల్లంఘించిన వారిపై మంగళవారం కఠిన చర్యలు చేపట్టారు.మే 19న నిర్వహించిన ప్రత్యేక తనిఖీల్లో మొత్తం 15 మంది పై కేసులను నమోదు చేసి రూ.32 వేల జరిమానా విధించారు.డ్రంక్ అండ్ డ్రైవ్ కేసులో పట్టుబడిన డి. సుదర్శన్‌ను రాజేంద్రనగర్ 10వ స్పెషల్ కోర్టు న్యాయమూర్తి కె. వేణుగోపాల్ రెడ్డి ఎదుట హాజరుపరచగా,ఆయనకు ఒక రోజు సాధారణ కారాగార శిక్షతో పాటు రూ.2 వేల జరిమానా విధించారు.

అదే విధంగా డ్రంక్ అండ్ డ్రైవ్‌కు సంబంధించిన మరో 10 కేసుల్లో మొత్తం రూ.24 వేల జరిమానా విధించారు. డ్రైవింగ్ లైసెన్స్ లేకుండా వాహనాలు నడిపిన నలుగురిపై కేసులు నమోదు చేసి రూ.6 వేల జరిమానా విధించినట్లు పోలీసులు తెలిపారు.రహదారి భద్రతే ప్రధాన లక్ష్యంగా ట్రాఫిక్ నిబంధనలను కఠినంగా అమలు చేస్తున్నామని ఆర్జీఐఏ ట్రాఫిక్ ఇన్‌స్పెక్టర్ బి. ప్రమోద్ కుమార్ తెలిపారు. ప్రజలు ట్రాఫిక్ నియమాలను తప్పనిసరిగా పాటించి తమ ప్రాణాలతో పాటు ఇతరుల భద్రతను కాపాడాలని సూచించారు.





### గ్రామీణ అభివృద్ధికి కట్టుబడి ఉన్నాం

## దమ్మపేట పర్యటనలో పేర్కొన్న ఎమ్మెల్యే జారె

**అశ్వరావుపేట:మే 19 (డిడి9 వార్త)**

దమ్మపేట మండలం నాగుపల్లి, నాచారం, మొద్దులగూడెం గ్రామ పంచాయతీలలో గౌరవ ఎమ్మెల్యే జారె ఆదినారాయణ ఈరోజు విస్తృతంగా పర్యటించారు ఆయా గ్రామాల్లో ఇటీవల వివాహం జరిగిన నూతన దంపతులను కలిసి ఆశీర్వదించి శుభాకాంక్షలు తెలిపారు అదే విధంగా అనారోగ్యంతో బాధపడుతున్న పలువురు బాధితులను పరామర్శించి వారి ఆరోగ్య పరిస్థితిని అడిగి తెలుసుకున్నారు ప్రతి కుటుంబానికి ప్రభుత్వం అండగా ఉంటుందని భరోసా ఇచ్చారు పర్యటన సందర్భంగా ఆయా గ్రామపంచాయతీల పరిధిలో ప్రజలు ఎదుర్కొంటున్న సమస్యలను స్థానికులతో నేరుగా మాట్లాడి తెలుసుకున్నారు గ్రామీణ ప్రాంతాల అభివృద్ధికి అవసరమైన పనులను దశలవారీగా పరిష్కరిస్తామని తెలిపారు నాచారం గ్రామంలో కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు దమ్మపేట సొసైటీ చైర్మన్ యెల్లిన రాఘవరావు గారు ఇటీవల తీవ్ర అనారోగ్యంతో ఆసుపత్రిలో చికిత్స పొందిన అనంతరం ఇంటి వద్ద విశ్రాంతి తీసుకుంటుండగా వారి నివాసానికి వెళ్లి ఆరోగ్య పరిస్థితిని స్వయంగా తెలుసుకున్నారు త్వరగా కోలుకోవాలని ఆకాంక్షిస్తూ కుటుంబ సభ్యులకు ధైర్యం చెప్పారు పర్యటనలో భాగంగా ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా నిర్మించిన ఇందిరమ్మ ఇండ్లు నిర్మాణం పూర్తిగా కాబడి గృహప్రవేశాలు నిర్వహించిన లబ్ధిదారులను కలుసుకుని శుభాకాంక్షలు తెలిపారు దమ్మపేట మండల కేంద్రంలో విశ్రాంతఉపాధ్యాయుల కమ్యూనిటీ భవనానికి ప్రభుత్వం



నూతనంగా మంజూరు చేసిన కాంపౌండ్ వాల్ నిర్మాణ పనులకు శంకుస్థాపన నిర్వహించారు ఈ సందర్భంగా ఉపాధ్యాయ సంఘాల ప్రతినిధులు ఎమ్మెల్యే గారికి కృతజ్ఞతలు తెలిపారుఅనంతరం అంకంపాలెం గ్రామంలోని గిరిజన బాలికల ఆశ్రమ పాఠశాలలో చేపట్టనున్న అభివృద్ధి కార్యక్రమాలకు ఎమ్మెల్యే గారు శంకుస్థాపన చేశారు గిరిజన విద్యార్థినులకు మెరుగైన విద్యా వసతులు కల్పించడమే ప్రభుత్వ లక్ష్యమని పేర్కొన్నారు గ్రామీణ ప్రాంతాల్లో విద్య, వైద్యం, మౌలిక సదుపాయాల అభివృద్ధికి ప్రభుత్వం ప్రత్యేక ప్రాధాన్యత ఇస్తోందని ఈ సందర్భంగా తెలిపారుఈ కార్యక్రమంలో మండలనాయకులు ప్రజాప్రతినిధులు సర్పంచులు ఉపసర్పంచులు అనుబంధ సంఘాల నాయకులు వార్డుమెంబర్లు స్థానికనాయకులు తదితరులు పాల్గొన్నారు.



## సుందరయ్య జీవితం నేటి తరానికి ఆదర్శం

- **సిపిఎం జిల్లా కార్యదర్శి మచ్చ వెంకటేశ్వర్లు**

**భద్రాచలం, మే 19 డిడి9 వార్త**

వర్గ పోరాటాలు సామాజిక పోరాటాలు సాగించడమే సుందరయ్యకు మనమిచ్చే ఘన నివాళి అని సుందరయ్య జీవితం నేటి తరానికి ఆదర్శమని సిపిఎం జిల్లా కార్యదర్శి మచ్చ వెంకటేశ్వర్లు అన్నారు. దక్షిణ భారత కమ్యూనిస్టు ఉద్యమ నిర్మాత, ఆదర్శ జీవి అమరజీవి కామ్రేడ్ పుచ్చలపల్లి సుందరయ్య 41 వ వర్ధంతి సభ మంగళవారం పార్టీ పట్టణ కార్యదర్శి గడ్డం స్వామి అధ్యక్షతన జరిగింది. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ సుందరయ్య తన కుటుంబం నుండి వర్గ,సామాజిక పోరాటం ప్రారంభించారని అన్నారు. మూఢ ఆచారాలకు, నమ్మకాలకు వ్యతిరేకంగా కృషి చేశారని, బహుముఖ సామాజిక సేవా కార్యక్రమాలు నిర్వహించడం ద్వారా పార్టీ నిర్మాణానికి కృషి చేశారని గుర్తు చేశారు. యువత విప్లవ రాజకీయాల వైపు ఆలోచించాలని ఆదర్శవంతమైన రాజకీయాలు కమ్యూనిస్టులతోనే సాధ్యమని తెలిపారు. దేశంలో బీజేపీ రాజకీయ కుట్రల ద్వారా, ఎలక్షన్ కమిషన్, ఈ డి, సిబిఐ మొదలగు రాజ్యాంగ యంత్రాంగాన్ని ఉపయోగించుకొని అధికారంలోకి వస్తుందని అన్నారు. ఈకార్యక్రమంలో జిల్లా కార్యదర్శి వర్గ సభ్యులు ఎంబి నర్సారెడ్డి, బండారు శరత్‌బాబు, వై.వెంకట రామారావు, డి.సీతాలక్ష్మి, వార్డు సభ్యులు ఇర్పా అనసూయ, నాదెళ్ల లీలావతి, నకిరికంటి నాగరాజు, చుక్క మాధవరావు పాల్గొన్నారు.





## బస్తర్ అడవుల్లో బయటపడిన భారీ డంప్

- **పక్కా సమాచారంతో కూంబింగ్‌లో వెలుగులోకి**
- **లొంగిపోయిన మావోయిస్టుల సమాచారమా..?**
- **అడవిలో తవ్వగా భారీ గుంత బయటపడింది**
- **ఆధునిక తుపాకులు, రాకెట్ లాంచర్లు స్వాధీనం**
- **ఏకే-47, ఎస్ఎల్ఆర్, బోర్ గన్స్ లభ్యం**
- **భారీ మొత్తంలో బుల్లెట్లు గుర్తింపు**
- **విప్లవ సాహిత్యం, బ్యానర్లు కూడా స్వాధీనం**
- **రూ.68 లక్షల నగదు కట్టలు బయటపడ్డాయి**

**ఏటూరునాగారం క్రైం, డీడీ9 వార్త, మే 19:**

ఛత్తీస్‌గఢ్‌లోని దండకారణ్యం-బస్తర్ అడవుల్లో మావోయిస్టుల రహస్య స్థావరాలు వరుసగా వెలుగులోకి వస్తున్నాయి. ఈ క్రమంలో నారాయణ్‌పూర్ అటవీ ప్రాంతంలో కూంబింగ్ నిర్వహించిన భద్రతా బలగాలకు భారీ ఆయుధ డంప్ లభించడం సంచలనంగా మారింది. పక్కా సమాచారంతో అడవిలో తనిఖీలు నిర్వహించిన భద్రతా సిబ్బంది ఓ భారీ గుంతను గుర్తించి తవ్వగా ఆశ్చర్యకరమైన విషయాలు బయటపడ్డాయని సమాచారం.

అడవిలో కాలిబాట పక్కన ఉన్న చెట్టు వద్ద రాయి కింద ఈ రహస్య డంప్ దాచినట్లు పోలీసులు గుర్తించారు. రాయిని తొలగించి లోపల పరిశీలించగా ఆధునిక ఆయుధాల నిల్వ బయటపడింది. ఇందులో ఏకే47లు, ఎస్ఎల్ఆర్‌లు, బోర్ గన్స్‌తో పాటు భారీ మొత్తంలో బుల్లెట్లు, మందుగుండు సామగ్రి ఉన్నట్లు తెలుస్తోంది.

అంతేకాకుండా రాకెట్ లాంచర్లు, విప్లవ సాహిత్యం, మావోయిస్టు ఉద్యమానికి సంబంధించిన బ్యానర్లు, ప్రచార సామగ్రి కూడా స్వాధీనం చేసుకున్నట్లు సమాచారం. భారీ మొత్తంలో నగదు కట్టలు కూడా బయటపడగా, సుమారు రూ.68 లక్షల వరకు నగదు ఉన్నట్లు తెలుస్తోంది.

ఇంత పెద్ద మొత్తంలో ఆయుధాలు, పేలుడు సామగ్రి, నగదు ఒకేచోట బయటపడటం ఇదే మొదటిసారి కావచ్చని బస్తర్ పోలీసు వర్గాలు పేర్కొన్నట్లు సమాచారం. డంప్‌ను చూసిన భద్రతా సిబ్బంది "ఇది ఒక చిన్న ఆయుధ కర్మాగారంలా ఉంది" అంటూ ఆశ్చర్యం వ్యక్తం చేసినట్లు తెలుస్తోంది.

ఇదిలా ఉండగా నారాయణ్‌పూర్ అడవుల్లో మరో చిన్న డంప్ కూడా గుర్తించినట్లు సమాచారం. అందులో కొంత మొత్తంలో ఆయుధాలు ఉన్నట్లు తెలిసింది. మావోయిస్టులు కర్రెగుట్టలను ప్రధాన షెల్టర్ జోన్‌లుగా ఉపయోగిస్తున్నారని, అయితే అసలు ఆయుధ నిల్వలను దండకారణ్యం లోతట్టు అడవుల్లో దాచిపెడుతున్నట్లు భద్రతా సంస్థలు భావిస్తున్నాయి.

గతంలో ఏటూరునాగారం, తాడ్వాయి, దామెరతొగు, ములుగు ప్రాంతాలు నక్సల్స్ కార్యకలాపాలకు కేంద్రాలుగా ఉండేవని, వరుస ఎన్‌కౌంటర్ల తర్వాత మావోయిస్టులు తమ డంప్‌లను దండకారణ్యం వైపు మార్చినట్లు భద్రతా వర్గాలు అంచనా వేస్తున్నాయి.

బస్తర్ అడవుల్లో ఇంకా పలు రహస్య స్థావరాలు, డంప్‌లు ఉండే అవకాశముందని భావిస్తున్న భద్రతా బలగాలు కూంబింగ్‌ను మరింత ముమ్మరం చేసినట్లు తెలుస్తోంది.





# ప్రభుత్వ ఐ టి ఐ మణుగూరు నందు ఆన్‌లైన్ అడ్మిషన్లకు శ్రీకారం చుట్టిన ఎమ్మెల్యే పాయం వెంకటేశ్వర్లు

- **అలెక్స్ జ్ఞాపకార్థం మంచినీటి ట్యాంకు ను ప్రారంభించిన ఎమ్మెల్యే..**

**మణుగూరు.మే 19**
**(డి డి 9వార్త)**

భద్రాద్రి కొత్తగూడెం జిల్లా,మణుగూరు.

మయ్య శ్రీనివాస్ (ఐటిఐ లెక్చరర్) కుమారుడు అలెక్స్ ఇటీవలి కాలంలో మరణించిన నేపథ్యంలో, ఆయన జ్ఞాపకార్థం ఐటిఐ విద్యార్థులకు శాశ్వతంగా ఉపయోగపడే విధంగా మంచినీటి సదుపాయాన్ని ఏర్పాటు చేశారు. ఈ సందర్భంగా ఏర్పాటు చేసిన వాటర్ ట్యాంక్‌ను పినపాక నియోజకవర్గ శాసనసభ్యులు పాయం వెంకటేశ్వర్లు మంగళవారం నాడు ప్రారంభించారు.

అలాగే 202627 విద్యా సంవత్సరానికి సంబంధించిన ప్రభుత్వ ఐ టి ఐ మణుగూరు నందు అడ్మిషన్ల కోసం ఆన్‌లైన్ దరఖాస్తు ప్రక్రియ 25052026 నుండి ప్రారంభం కానున్న నేపథ్యంలో,ఆన్‌లైన్ అప్లికేషన్ ప్రారంభాన్ని కూడా ఎమ్మెల్యే పాయం వెంకటేశ్వర్లు ఆవిష్కరించారు.ఈ సందర్భంగా ఎమ్మెల్యే పాయం వెంకటేశ్వర్లు మాట్లాడుతూ.. అలెక్స్ జ్ఞాపకార్థం ఏర్పాటు చేసిన మంచినీటి సదుపాయం విద్యార్థులకు ఎంతో ఉపయోగకరంగా ఉంటుందని, అలాగే ఐటీఐ విద్య ద్వారా యువత నైపుణ్యాలను పెంపొందించుకొని ఉపాధి అవకాశాలను సాధించవచ్చని తెలిపారు. యువత అందరూ ఆన్‌లైన్ ద్వారా దరఖాస్తు చేసుకుని ఈ అవకాశాన్ని సద్వినియోగం చేసుకోవాలని సూచించారు. ఈ కార్యక్రమంలో ప్రిన్సిపాల్ జి రవి, సూపర్డెంట్ జ్యోతి, రాణి, మండల అధ్యక్షులు పిరినాకి నవీన్, మైనారిటీ అధ్యక్షులు రహీం పాషా, సమితి సింగారం సర్పంచ్ కలబోయిన మాధవరావు, తోగ్గుడెం సర్పంచ్ మడకం క్రిష్ణ, సమితి సింగారం ఉపసర్పంచ్ గాండ్ల సురేష్, భద్రాద్రి కొత్తగూడెం జిల్లా కాంగ్రెస్ పార్టీ జిల్లా సెక్రటరీ దొబ్బల వెంకటప్పయ్య,ఎస్ గణేష్‌రెడ్డి,వార్డు సభ్యులు, ముఖ్య నాయకులు, కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

# వరి గడ్డి దహనం వల్ల భారీ నష్టాలు

- **రైతులు అవగాహన పెంచుకోవాలి, – ప్రమాదాలకు కారణమైతే చర్యలు తప్పవు :**
- **పస్రా,ఎస్సై తాజుద్దీన్**





**గోవిందరావుపేట, మే 19( డి డి 9 వార్త)**

పంట పొలాల్లో వరి కోత పూర్తయిన అనంతరం మిగిలిపోయిన వరి గడ్డిని తగలబెట్టడం వల్ల పర్యావరణానికి, భూమి సారానికి, ప్రజల ఆరోగ్యానికి తీవ్ర నష్టం జరుగుతుందని పస్రా ఎస్సై తాజుద్దీన్ హెచ్చరించారు. మంగళవారం మండలంలోని పలువురు రైతుల పొలాలను సందర్శించి రైతులకు అవగాహన కల్పించారు.

ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఇటీవల గ్రామీణ ప్రాంతాల్లో వరి గడ్డిని కాల్చివేయడం అధికంగా కనిపిస్తోందన్నారు. అయితే ఈ చర్య వల్ల నేలలో ఉండే సహజ సేంద్రియ పదార్థాలు, సూక్ష్మజీవులు నశించి భూమి సారం తగ్గిపోతుందని తెలిపారు. దీని ప్రభావం తదుపరి పంటల దిగుబడిపై పడే అవకాశం ఉందన్నారు. అలాగే పంటలకు మేలు చేసే జీవులు కూడా అగ్నికి ఆహుతవుతున్నాయని పేర్కొన్నారు.

వరి గడ్డి దహనం వల్ల భారీగా పొగ వ్యాపించి వాయు కాలుష్యం పెరుగుతుందని, దీంతో శ్వాసకోశ సమస్యలు, కంటి మండుట, అలర్జీలు వంటి ఆరోగ్య సమస్యలు ప్రజల్లో పెరుగుతున్నాయని తెలిపారు. ముఖ్యంగా చిన్నపిల్లలు, వృద్ధులు తీవ్ర ఇబ్బందులు ఎదుర్కొంటున్నారని చెప్పారు.

అదేవిధంగా అగ్ని అదుపుతప్పి సమీపంలోని ఇతర పంట పొలాలు, చెట్లు, విద్యుత్ తీగలు దగ్ధమయ్యే ప్రమాదం ఉందన్నారు. రోడ్లపై పొగ కమ్ముకోవడంతో రోడ్డు ప్రమాదాలు కూడా జరిగే అవకాశముందని హెచ్చరించారు. వరి గడ్డిని కాల్చివేయకుండా పశువుల మేతగా, సేంద్రియ ఎరువుల తయారీలో, బయో కంపోస్ట్ కోసం వినియోగించుకోవాలని వ్యవసాయ శాఖ సూచిస్తోందన్నారు. రైతులు అధికారుల సూచనలు, సలహాలు పాటించి పర్యావరణ పరిరక్షణలో భాగస్వాములు కావాలని కోరారు. వరి గడ్డి తగలబెట్టి ప్రమాదాలకు కారణమవుతున్న వారిపై చట్టపరమైన చర్యలు తీసుకుంటామని ఎస్సై తాజుద్దీన్ స్పష్టం చేశారు. ప్రమాదాల నివారణకు ప్రతి ఒక్కరూ బాధ్యతగా వ్యవహరించాలని సూచించారు.ఈ కార్యక్రమంలో పోలీస్ సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

# సెంట్రల్ లైటింగ్ మరమ్మత్తులు మరియు నూతన వీధి దీపాలను ఏర్పాటు పనులను పరిశీలిస్తున్న ప్రజాప్రతినిధులు..

**మణుగూరు.మే 19**
**(డి డి 9వార్త)**

భద్రాద్రి కొత్తగూడెం జిల్లా, మణుగూరు మండలం,సమితిసింగారం గ్రామపంచాయతీ పరిధిలో గల అంబేద్కర్ సెంటర్ నుండి జూనియర్ కళాశాల గేటు వరకు గల రోడ్ డివైడర్స్ మధ్యగల సెంట్రల్ లైటింగ్ పోల్స్ కి ఉన్న వీధి దీపాలు గత కొన్ని నెలలుగా వెలగక పోవడంతో ప్రజలు పడుతున్న ఇబ్బందులను గ్రామ పంచాయతీ సిబ్బంది కి తెలియచేయడంతో మంగళవారం నాడు సర్పంచ్ మరియు ఉప సర్పంచులు తమ సిబ్బందితో కలిసి మరమ్మత్తులు పూర్తి చేసి,నూతన వీధి దీపాలను ఏర్పాటు ఏర్పాటు చేశారు.

ఈ కార్యక్రమంలో

సమితి సింగారం గ్రామపంచాయతీ సర్పంచ్ కలబోయిన మాధవరావు, ఉప సర్పంచ్ గాండ్ల సురేష్, వార్డు సభ్యులు మాదాడి రాజేష్,వేల్పుల నరేష్, ఎస్కే రహీం పాషా, ఉకే కృష్ణవేణి, పంచాయతీ కార్యదర్శి డి శ్రీకాంత్,కాంగ్రెస్ పార్టీ నాయకులు ఎండి యాకూబ్ అలీ, ఎస్ గణేష్ రెడ్డి తదితరులు పాల్గొన్నారు.సమస్యను తెలియచేసిన వెంటనే స్పందించి పరిష్కరించిన ప్రజాప్రతినిధులకు,పంచాయతీ సిబ్బంది కి స్థానిక ప్రజలు కృతజ్ఞతలను తెలియజేశారు.



# తాగునీటిపై రాజకీయాలు మానండి..!



- **“ఓల్డ్ విలేజ్ – న్యూ కాలనీలు”అంటూ ప్రజలను విడదీయొద్దు**
- **కాంగ్రెస్ నేతలపై బీఆర్ఎస్ నేత మాజీ వార్డ్ సభ్యుడు మన్నే నవీన్ ఫైర్**

**రాజేంద్రనగర్ మే 19 డిడి 9 వార్త**

రాజేంద్రనగర్ సర్కిల్ బండ్లగూడ జాగిర్ పరిధిలో నెలకొన్న తాగునీటి సమస్యపై రాజకీయ వేడి రాజుకుంది. “ఓల్డ్ విలేజెస్ - న్యూ కాలనీలు”అంటూ ప్రజలను విభజించేలా కాంగ్రెస్ నాయకులు మాట్లాడటం సరికాదని బీఆర్ఎస్ నాయకుడు మాజీ వార్డ్ సభ్యుడు మన్నే నవీన్ ముదిరాజ్ తీవ్రస్థాయిలో మండిపడ్డారు.ప్రజలకు అవసరమైన ప్రాథమిక సమస్యల పరిష్కారంపై దృష్టి పెట్టాల్సింది పోయి రాజకీయ వ్యాఖ్యలు చేయడం బాధ్యతారాహిత్యమని విమర్శించారు.121,122,123 డివిజన్లలో తాగునీటి కొరతతో ప్రజలు తీవ్ర ఇబ్బందులు ఎదుర్కొంటున్నారని ఆయన పేర్కొన్నారు. ప్రతి కుటుంబానికి సమానంగా తాగునీరు అందేలా చర్యలు తీసుకోవాలని,రోజుకు సుమారు 40 వేల కుటుంబాలకు నీటి సరఫరా జరిగే విధంగా అధికారులు ప్రణాళిక రూపొందించాలని డిమాండ్ చేశారు.గత ఐదేళ్లుగా పెండింగ్‌లో ఉన్న వాటర్ బిల్లుల సమస్యను వెంటనే పరిష్కరించడంతో పాటు 6 అంగుళాలు,4 అంగుళాల పైపులైన్ల ద్వారా నీటి సరఫరాను మెరుగుపరచాలని సూచించారు.రిజర్వాయర్‌కు బూస్టర్ మోటార్ ఏర్పాటు చేస్తే సమస్యకు శాశ్వత పరిష్కారం దొరుకుతుందని తెలిపారు.‘వాక్ ఫర్ వాటర్’ కార్యక్రమం ద్వారా ఇప్పటికే ప్రజల్లో అవగాహన కల్పించినప్పటికీ అధికారులు స్పందించకపోవడం దురదృష్టకరమన్నారు. ఇప్పటికైనా ప్రజల ఇబ్బందులను గుర్తించి తక్షణ చర్యలు చేపట్టాలని ఆయన డిమాండ్ చేశారు.



# తాగునీటి సమస్యల పరిష్కారంలో ఎమ్మెల్యే పాయం వెంకటేశ్వర్లు ముందడుగు..

- **ఉడతానేని నగర్ & రిక్షా కాలనీలో నూతన బోర్ పాయింట్ల పరిశీలన..**

**మణుగూరు.మే 19**
**(డి డి 9వార్త)**

భద్రాద్రి కొత్తగూడెం జిల్లా, మణుగూరు మండలం లోని సమితిసింగారం గ్రామపంచాయతీ లో

తాగునీటి సమస్యల పరిష్కారానికి అధిక ప్రాధాన్యతనిస్తూ, ప్రజలకు శాశ్వత పరిష్కారం అందించాలనే లక్ష్యంతో పినపాక నియోజకవర్గ శాసన సభ్యులు పాయం వెంకటేశ్వర్లు ఆదేశాల మేరకు మణుగూరు మండలం సమితి సింగారం గ్రామపంచాయతీ పరిధిలోని ఉడతానేని నగర్ మరియు రిక్షా కాలనీ ప్రాంతాలలో ఏర్పాటు చేయబోయే నూతన తాగునీటి బోర్ పాయింట్లను పరిశీలించి గుర్తించారు.ఈ ప్రాంతాలు అత్యంత నీటి ఎద్దడి సమస్యతో బాధపడుతున్న ప్రాంతాలుగా గుర్తించబడిన నేపథ్యంలో, ఆర్డబ్ల్యూఎస్ శాఖ ఆధ్వర్యంలో తాగునీటి సమస్యను శాశ్వతంగా పరిష్కరించేందుకు బోర్ పాయింట్ల ఏర్పాటుకు చర్యలు చేపడుతున్నారు.

ఈ కార్యక్రమంలో సమితి సింగారం గ్రామపంచాయతీ సర్పంచ్ కలబోయిన మాధవరావు, ఉప సర్పంచ్ గాండ్ల సురేష్, వార్డు సభ్యులు మాదాడి రాజేష్, వేల్పుల నరేష్, RWS ఏఈ అరుంధతి, జియాలజిస్ట్, తదితరులు పాల్గొన్నారు.

## కునూరు గ్రామంలో ఉపాధి హామీ పనుల పరిశీలన.. కార్మికులకు మజ్జిగ పంపిణీ





జనగామ మే 19 (డిడి 9వార్త ) బ్యూరో

జఫర్గడ్ మండలం కునూరు గ్రామంలో వీక్షిత్ భారత్‌రోజ్ గర్2025 పథకం కింద కొనసాగుతున్న ఉపాధి హామీ పనులను బీజేపీ మండల అధ్యక్షులు కోరుకొప్పుల నగేష్ గౌడ్ ఆధ్వర్యంలో పరిశీలించిన బీజేపీ రాష్ట్ర కౌన్సిల్ సభ్యులు, కాంటెస్టెడ్ ఎమ్మెల్యే, మాజీ రాష్ట్ర కార్యవర్గ సభ్యులు మరియు స్టేషన్ ఘనపూర్ నియోజకవర్గ ఇంచార్జీ పెరుమాండ్ల వెంకటేశ్వర్లు (వెంకన్న) కార్మికులకు మజ్జిగ ప్యాకెట్లు పంపిణీ చేశారు. అనంతరం గ్రామంలోని ఐకెపి కేంద్రాన్ని సందర్శించి రైతులు, కార్మికుల సమస్యలను అడిగి తెలుసుకున్నారు. వారి సమస్యల పరిష్కారానికి కృషి చేస్తానని హామీ ఇచ్చారు.ఈ కార్యక్రమంలో ఎస్సీ మోర్చా జనగామ జిల్లా ఉపాధ్యక్షులు ఇల్లందుల సారయ్య, బూత్ అధ్యక్షులు గద్దం వెంకటేశ్వర్లు, బెల్లి పెద్దన్న, సకినాల కొమురెల్లి, ఇల్లందుల ఎల్లయ్య, సీనియర్ నాయకులు పోతోజు ఎల్లసారి, శాస్త్రబోయిన సంపత్, ఇల్లందుల యాకయ్య, ఇల్లందుల బాబు తదితర బీజేపీ నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.



## ట్రైబల్ మ్యూజియం సందర్శించిన గిరి దర్శక్ బృందం

భద్రాచలం, మే 19 డిడి9 వార్త

భద్రాచలంలోని ఐటీడీఏ ప్రాంగణంలోని ట్రైబల్ మ్యూజియంను గిరిదర్శక్ శిక్షణ పొందుతున్న గిరిదర్శక్ బృందం టూరిస్ట్ గైడ్ సభ్యులు మంగళవారం సందర్శించారు. కొత్తగూడెం జిల్లా హెడ్ క్వార్టర్ లో పౌర రక్షక శాఖ ఆధ్వర్యంలో గిరిదర్శక్ శిక్షణ పొందుతున్న గిరిదర్శక్ బృందం టూరిస్ట్ గైడ్ సభ్యులు శిక్షణలో భాగంగా

గిరిజన మ్యూజియంను సందర్శించి మ్యూజియంలోని ఆదివాసీలకు సంబంధించిన సంస్కృతి సాంప్రదాయాలను మరియు కళాకృతులను పరిశీలించారు. అలాగే గిరిజన క్రాఫ్ట్ తయారీ విధానాన్ని వారు పరిశీలించినారు. మారుమూల ఆదివాసి గిరిజనుల యొక్క పురాతన వస్తువులను సేకరించి ఆదివాసీల సంస్కృతి సాంప్రదాయాలు, ఆచార వ్యవహారాలు భావితరాలకు తెలిసే విధంగా మ్యూజియంలో పొందుపరచడం చాలా బాగుందని ఆనందం వ్యక్తం చేశారు. ఆహార సేకరణకు ఉపయోగించే వస్తువులు మరియు నీళ్లకు ఉపయోగించే సొరకాయతో చేసినటువంటి సొరకాయ బుర్రలు బాగున్నాయని, ఆదివాసులు ఆధునిక పోకడలకు పోకుండా పర్యావరణాన్ని కాపాడే వస్తువులను నిత్యజీవితంలో ఉపయోగించుకోవాలని వారు తెలిపారు. ఈ కార్యక్రమంలో మ్యూజియం ఇన్‌చార్జి వీరాస్వామి, మాధవి, స్రవంతి, సందీప్ కుమార్, ఉదయ్ కుమార్, రవి, ముత్యాలరావు, దేవా, వర్ష సందీప్, అపక సాంబ పాల్గొన్నారు.




## జీడీకే–2 ఇంక్లైన్‌లో మల్టీ డిపార్ట్‌మెంటల్ సమన్వయ సమావేశం

- ఉత్పత్తి లక్ష్యాలు, భద్రతా ప్రమాణాలపై అధికారుల సమీక్ష



పెద్దపల్లి బ్యూరో, మే 19 (డిడి9 వార్త):

సింగరేణి సంస్థ నిర్దేశించిన ఉత్పత్తి లక్ష్యాల సాధనే ధ్యేయంగా సంస్థ చైర్మన్ మరియు ఆర్జీ-1 జీఎం డి. లలిత్ కుమార్ ఆదేశాల మేరకు జీడీకే-2 ఇంక్లైన్‌లో "మన సంస్థ - మన గని - మన బాధ్యత" అనే అంశంపై మల్టీ డిపార్ట్‌మెంటల్ సమన్వయ సమావేశం నిర్వహించారు. ఈ సమావేశం మొదటి మరియు రెండవ బదిలీలలో జరిగింది. ఈ సందర్భంగా సంస్థ సాధించిన ఉత్పత్తి, కార్మిక సంక్షేమం, గనుల్లో భద్రతా ప్రమాణాలు, 2026-27 ఆర్థిక సంవత్సరానికి సంబంధించిన ప్రణాళికలు, కంపెనీ ఎదుర్కొంటున్న మార్కెట్ సవాళ్లపై ఉన్నతాధికారులు సుదీర్ఘంగా చర్చించారు.

మల్టీ డిపార్ట్‌మెంట్ కమిటీ సభ్యులు పవర్ పాయింట్ ప్రజెంటేషన్ ద్వారా సింగరేణి గనుల పనితీరు, బొగ్గు ఉత్పత్తి, ఉత్పాదకత, బొగ్గు రవాణా, నెలవారీ లక్ష్యాలు, రవాణా ప్రణాళికలపై వివరించారు. అలాగే ప్రస్తుత ఆర్థిక సంవత్సరంలో ఆర్జీ-1 ఏరియాకు నిర్దేశించిన ఉత్పత్తి పెంపు లక్ష్యాల సాధనకు తీసుకోవాల్సిన చర్యలను వివరించారు.

అనంతరం ఉద్యోగులతో రక్షణ ప్రతిజ్ఞ చేయించారు.

ఈ సమావేశంలో ఏఐటీయూసీ గుర్తింపు సంఘం డిప్యూటీ జనరల్ సెక్రటరీ మడ్డి ఎల్లయ్య, ఏజీఎం (ఐఈడి) ఆంజనేయులు, ఏరియా ఇంజనీర్ రామ్మోహన్, పర్సనల్ మేనేజర్ రవీందర్ రెడ్డి, అధికారులు రాజన్న, బ్రహ్మాజీ రావు, స్టాట్యుటరీ మేనేజర్ రమేష్, సీవోయ్ సెక్రటరీ కోలా మల్లేష్, గని యాక్టింగ్ మేనేజర్ జాన్సన్, పిట్ సెక్రటరీ పొన్నాల వెంకటయ్య, సేఫ్టీ ఆఫీసర్ దొంత వేంకటేశ్వర్లు, గణేష్ తదితరులు పాల్గొన్నారు.

## ఓబీసీ మోర్చా రాష్ట్ర ఉపాధ్యక్షురాలిగా కందుల సంధ్యారాణికి సన్మానం

- పార్టీ శ్రేణుల అభినందనలు – ఓబీసీ వర్గాల అభ్యున్నతికి కృషి చేస్తానన్న సంధ్యారాణి



పెద్దపల్లి బ్యూరో, మే 19 (డిడి9 వార్త):

బీజేపీ రామగుండం ఇంచార్జ్ కందుల సంధ్యారాణి ఓబీసీ మోర్చా రాష్ట్ర ఉపాధ్యక్షురాలిగా నియమితులైన సందర్భంగా లక్ష్మీనగర్ మండల అధ్యక్షురాలు ఊరగొండ అపర్ణ ఆధ్వర్యంలో బీజేపీ పార్టీ శ్రేణులు ఘనంగా సన్మానించారు.

ఈ కార్యక్రమంలో పార్టీ నాయకులు, కార్యకర్తలు పెద్ద ఎత్తున పాల్గొని పూలమాలలు, శాలువాలతో అభినందనలు తెలిపారు.

ఈ సందర్భంగా కందుల సంధ్యారాణి మాట్లాడుతూ... పార్టీ అధిష్టానం తనపై ఉంచిన నమ్మకాన్ని నిలబెట్టుకుంటూ ఓబీసీ వర్గాల అభ్యున్నతికి మరింత కృషి చేస్తానని తెలిపారు. అలాగే తనకు ఘన స్వాగతం పలికి సన్మానించిన లక్ష్మీనగర్ మండల అధ్యక్షురాలు ఊరగొండ అపర్ణతో పాటు పార్టీ నాయకులు, కార్యకర్తలకు ప్రత్యేక కృతజ్ఞతలు తెలిపారు. పార్టీ బలోపేతానికి అందరూ సమిష్టిగా పని చేయాలని పిలుపునిచ్చారు.

ఈ కార్యక్రమంలో సీనియర్ నాయకులు ముసుకుల భాస్కర్ రెడ్డి, తడగొండ నరసయ్య, సులువ లక్ష్మీనారాయణ, కోడూరు రమేష్, బియ్యాల మహేందర్, మాదరబోయిన రాకేష్, అందే రాజ్‌కుమార్ చారి, సిలారపు కళ్యాణ్, మీస వికాస్, నగునూరి లక్ష్మీనారాయణ, కొమ్మ స్వామి, తడగొండ కార్తీక్, జనగామ సాగర్, వీరబోయిన శ్రీనివాస్, వంశీ, వెంకటేష్ తదితరులు పాల్గొన్నారు.

## శబరిమలలో ఎడవం మాసపూజ సందర్భంగా
# ఏ బి ఏ పి,అన్నదాన సేవ విజయవంతం.



డిడి9వార్త / రామగుండం మే 20:

గోదావరిఖని , మంగళవారం : శబరిమల శ్రీ ధర్మశాస్తా సన్నిధానంలో ఈ నెల 14వ తేదీ నుండి జరుగుతున్న ఎడవం మాసపూజ మంగళవారం నాడు విజయవంతంగా ముగిసింది. ఈ సందర్భంగా అఖిల భారతీయ అయ్యప్ప ధర్మ ప్రచార సభ ఆధ్వర్యంలో నారాయణ తోడు ఏ బి ఏ పి,అన్నదానం మందిరంలొ నిర్విరామంగా జరిగిన అన్నదాన కార్యక్రమం నేటితో పరిసమాప్తమైంది అని ఏ బి ఏ పి తెలంగాణ రాష్ట్ర పి ఆర్ ఓ మరియు అన్నదానం మందిరం క్యాంపు అధికారి జనగామ తిరుపతి తెలిపారు.

నేటి చివరి రోజు అన్నదాన కార్యక్రమంలో ఏ బి ఏ పి,జాతీయ అధ్యక్షులు అయ్యప్పదాస్ , అలంగార్ యోగం కార్యదర్శి కళాదరన్,ఏ బి ఏ పి,ట్రస్ట్ సభ్యులు రాచర్ల రమేష్ గురుస్వామి మరియు రవిచంద్రన్ పాల్గొన్నారు అన్నారు. ఏ బి ఏ పి,తెలంగాణ రాష్ట్ర పి ఆర్ ఓ,జనగామ తిరుపతి సమన్వయంతో ఈ ఆరు రోజులు అన్నదాన సేవ దిగ్విజయంగా కొనసాగింది అని అన్నారు.

ఈనెల 14వ తేది నుండి ఎడవం మాస పూజ సందర్భంగా నిత్యం వేలాది మంది అయ్యప్ప భక్తులకు రుచికరమైన, శుచికరమైన మరియు నాన్యమైన భోజనం అందించడం జరిగింది అని తెల్లవారుజాము నుండి రాత్రి 11 గంటల వరకు భక్తులకు అల్పాహారం, మధ్యాహ్న భోజనం, రాత్రి అల్పాహారం /భోజనం ఏర్పాటు చేయబడ్డాయి అని అలాగే చిన్న స్వాములు, మాత స్వాములు,కన్నె స్వాముల నుండి వృద్ధ స్వాముల వరకు అందరికీ సమానంగా సేవ అందించడం జరిగింది అని జనగామ తిరుపతి తెలిపారు.

ఈవారం రోజుల అన్నదాన మహాయజ్ఞం విజయవంతం కావడానికి సహకరించిన ప్రతి ఒక్కరికీ పేరుపేరునా ధన్యవాదాలు ముఖ్యంగా తమ అమూల్యమైన సమయాన్ని, శ్రమను వెచ్చించిన స్వచ్ఛంద సేవకులకు, దాతలకు స్వాములకు మీడియా ప్రతినిధులకు అఖిల భారతీయ అయ్యప్ప ధర్మ ప్రచార సభ పక్షాన హృదయపూర్వక కృతజ్ఞతలు తెలియజేసారు.

అన్నదానం అన్ని దానాలలోకెల్లా శ్రేష్ఠమైనది అని "అన్నం పరబ్రహ్మ స్వరూపం" అని వేదాలు ఘోషిస్తున్నాయి అని ఆకలితో ఉన్న వారికి అన్నం పెట్టడం అంటే సాక్షాత్తు ఆ పరమాత్మకే నైవేద్యం సమర్పించడంతో సమానం అని జనగామ తిరుపతి అన్నారు. అన్నదాత సుఖీభవ అని బుజించిన స్వాముల దీవెనలే అయ్యప్ప ఆశీర్వాదంగా బావించినట్లుగా తెలిపారు .కొండలెక్కి అలసిపోయి, ఆకలితో ఉన్న స్వాములకు అన్నం పెట్టడం మహాపుణ్యం అని స్వాములను ఆకలితో అలమటింప చేయకూడదు అనే బావనతోనే ఇక్కడ సేవచేస్తున్నాము అన్నారు. కులం, మతం,పేద,ధనిక తేడా లేకుండా అందరూ అయ్యప్ప బిడ్డలే అనే భావంతో ఒకే పంక్తిలో కూర్చొని భోజనం చేస్తారు అని ఇదే "తత్వమసి" సిద్ధాంతానికి నిదర్శనం అని జనగామ తిరుపతి పేర్కొన్నారు.

**ఏ బి ఏ పి,సంకల్పం:**

అఖిల భారతీయ అయ్యప్ప ధర్మ ప్రచార సభ ఎల్లప్పుడూ "ఆకలి అన్నవాడికి అన్నం, దాహం అన్నవాడికి నీళ్లు" అందించాలనే లక్ష్యంతో పని చేస్తోంది అని మండల, మకరవిళక్కు కాలాలే కాకుండా, ప్రతి మాస పూజకు శబరిమలలో అన్నదానం నిర్వహించడం ఏ బి ఏ పి,ప్రత్యేకత అనిఅన్నదానం చేయండి, పుణ్యం మూటగట్టుకోండి. మీకు చేతనైనంతలో ఒకరి ఆకలి తీర్చండి. అయ్యప్ప స్వామి మిమ్మల్ని, మీ కుటుంబాన్ని చల్లగా చూస్తాడు అని భక్తులను ప్రజలను ఈ సందర్భంగా అఖిల భారతీయ అయ్యప్ప ధర్మ ప్రచార సభ జాతీయ అధ్యక్షులు కే అయ్యప్ప దాస్ వేడుకున్నారు.

# మొక్కలు నాటి వాటి సంరక్షణ బాధ్యత తీసుకోవాలి

- ఐటీడీఏ ప్రాజెక్టు అధికారి బి. రాహుల్



**భద్రాచలం, మే 19 డిడి9 వార్త**

పచ్చని చెట్లు ప్రగతికి మెట్లు అన్న సూత్రాన్ని ప్రజలు దృష్టిలో పెట్టుకొని ప్రతిరోజు వారి దైనందన జీవితంలో భాగంగా పర్యావరణం పచ్చధనం పరిశుభ్రంగా ఉండాలంటే తప్పనిసరిగా పర్యావరణాన్ని కాపాడుకొనుటకు విరివిగా మొక్కలు నాటి వాటి సంరక్షణ బాధ్యత తీసుకోవాలని ఐటీడీఏ ప్రాజెక్టు అధికారి బి. రాహుల్ అన్నారు. మంగళవారం ఐటీడీఏ ఆవరణలో జెన్ జాతీయ గరిమ ఉత్సవ్ 2026 జన్ భాగీ దారి సబ్సే దూర్ సబ్సేపహలె కార్యక్రమం సందర్భంగా యూనిట్ అధికారులతో కలిసి వివిధ రకాల మొక్కలు నాటారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఏజెన్సీ ఏరియా పరిధిలోని 130 గిరిజన గ్రామాలలో జన్ జాతీయ గరిమ ఉత్సవ్ సందర్భంగా ఆయా గ్రామాలలో ప్రభుత్వ కార్యాలయాలు మరియు అంగన్వాడి పాఠశాలలు ప్రభుత్వ పాఠశాలలు, గ్రామపంచాయతీ బిల్డింగులలో ఈ కార్యక్రమానికి నియమించబడ్డ అధికారులు ఈ రోజు మొక్కలు నాటి వాటి సంరక్షణ బాధ్యత చేపడతారని అన్నారు. గవర్నమెంట్ ఆఫ్ ఇండియా మారుమూల గిరిజన ప్రజలకు మౌలిక వసతులు కల్పించడానికి ఈనెల 19 నుంచి జన జాతీయ గరిమ ఉత్సవాలను ప్రారంభించి 25వ తేదీ వరకు ఆయా గ్రామాలలో గిరిజనులకు కావలసిన మౌలిక వసతుల కల్పనకు అధికారులు తప్పనిసరిగా వెళ్లి వారి సమస్యలను తెలుసుకొని కేంద్ర ప్రభుత్వానికి నివేదిస్తారని అన్నారు. దానిలో భాగంగా ఈ రోజు మనం పని చేసే కార్యాలయాలలో మనకు ప్రాణవాయువును ప్రసాదించే చెట్లను నాటి వాటిని సక్రమంగా పెంచి వాతావరణం కలుషితం కాకుండా చూడాలని అన్నారు. చెట్లను పెంచడం వలన పరిసరాలు శుభ్రంగా ఉండి మనకు ఎటువంటి అనారోగ్యాలు దరిచేరవని అందుకు ప్రతి ఒక్కరు పర్యావరణాన్ని పరిరక్షించుకుంటూ ప్రాణవాయువు ఇచ్చే మొక్కలను నాటి పర్యావరణాన్ని కాపాడుకోవాలని, పర్యావరణ పరిరక్షణ మొక్కల పెంపకం ఎంతో దోహదపడుతుందని, మానవాళి అంతా ఆరోగ్యంగా ఉండాలంటే మన చుట్టూ ఉన్న పరిసరాలు పచ్చదనంతో కళకళలాడాలని, అందుకు తప్పనిసరిగా మొక్కలు నాటి వాటిని పరిరక్షించాలని ఆయన అన్నారు.

ఈ కార్యక్రమంలో సహాయ ప్రాజెక్టు అధికారి జనరల్ డేవిడ్ రాజ్, డిడి ట్రైబల్ వెల్ఫేర్ అశోక్, ఈఈ ట్రైబల్ వెల్ఫేర్ మధుకర్, పి వి టి జి అధికారి గన్య, ఎస్ డి సి ఆనంద్ కుమార్, ఉద్యానవనాధికారి ఉదయ్ కుమార్, డి టి ఎల్ టి ఆర్ మనిధర్, ఇల్లందు ఏ టి డి ఓ భారతీదేవి పాల్గొన్నారు.

# చట్టవిరుద్ధ గ్రామ సభలను తక్షణమే రద్దు చేయాలి..

- ప్రజా అనుమతి లేకుండానే గ్రామసభలు..?
- జై ఆదివాసి యువశక్తి జిల్లా అధ్యక్షురాలు కొడిపే నయోమి..

**మే19 డిడి 9 వార్త వెంకటాపురం.**

ములుగు జిల్లా వెంకటాపురం మండలం లోని మంగ వాయి, ఎధిర గ్రామాలలో 16.05.2026 రోజున చట్ట విరుద్ధంగా అధికారులచే నిర్వహించి ఆమోదించిన పేసా గ్రామ సభలను తక్షణమే రద్దు చేయాలని జై ఆదివాసి యువశక్తి జిల్లా అధ్యక్షురాలు కొడిపె నయోమి డిమాండ్ చేశారు. పెసా చట్టం లోని సెక్షన్ : 4(1) ప్రకారం ఆ గ్రామం లోని ఓటు హక్కు కలిగిన వారు మాత్రమే పాల్గొని సర్పంచ్ అధ్యక్షతన లేదా సర్పంచ్ గైర్హాజరీ లో పెసా ఉపాధ్యక్షులు లేదా గ్రామ పెద్ద అధ్యక్షతన పేసా గ్రామసభ నిర్వహించాల్సి ఉండగా ఎలాంటి ఓటు హక్కు లేని పెసా కోఆర్డినేటర్ మరియు మండల అధికారులు పాల్గొని చట్ట విరుద్ధంగా తీర్మానం చేయించడం జరిగిందని, అంతేకాక అట్టి తీర్మానాన్ని ఎన్నుకోబడిన పేసా కార్యదర్శి రికార్డు చేయకుండా మరియు పెసా అధ్యక్షులు, కార్యదర్శుల సంతకాలు లేకుండా అమాయక ప్రజలను మోసం చేస్తూ అధికారులు చట్ట విరుద్ధంగా అక్రమంగా ఆమోదించిన పేసా గ్రామ సభలను తక్షణమే రద్దుచేసి చట్ట ప్రకారం ప్రజల స్వయం నిర్ణయాధికారం ప్రకారం పేసా గ్రామ సభలను నిర్వహించాలని లేనిపక్షంలో ఇట్టి చట్ట విరుద్ధమైన పేసా గ్రామసభల తీర్మానాల మీద మరియు హాజరైన అధికారుల మీద న్యాయస్థానాన్ని,



నేషనల్ ఎస్టీ కమిషన్ ను సంప్రదిస్తామని హెచ్చరించడం జరిగింది.






## హేమశ్రీ పుట్టినరోజు సందర్భంగా
# పేద కార్మికులకు మజ్జిగ, లస్సీ పంపిణీ

- సమాజసేవే దైవంగ భావించే దయగల హృదయుడు మన బిర్రం. వెంకటేశ్వరరావు.
- కార్మిక కష్టాలు తెలిసినవాడు, వాళ్లతో మమేకమై అన్నిటికి ముందుంటాడు బిర్రం..

**అశ్వరావుపేట:మే 19 (డి డి9 వార్త)**

అశ్వారావుపేట మండలం వినాయకపురం గ్రామానికి చెందిన సీనియర్ రాజకీయ నాయకుడు బిర్రం వెంకటేశ్వరావు మనవరాలు హేమశ్రీ తన పుట్టినరోజు సందర్భంగా సేవా కార్యక్రమాలు నిర్వహించి గ్రామ ప్రజల ప్రశంసలు అందుకున్నారు. ప్రతి పుట్టినరోజును ఆడంబరాలకు దూరంగా ఉంచి పేదలకు ఏదో ఒక రూపంలో సహాయం చేయాలనే మంచి ఆలోచనతో ముందుకు సాగుతున్న కుటుంబ సంప్రదాయాన్ని కొనసాగిస్తూ ఈ ఏడాది కూడా వినాయకపురం గ్రామంలో ఉపాధి హామీ పనులు చేస్తున్న పేద కార్మికులకు మండు టెండల్లో ఉపశమనం కలిగించేలా మజ్జిగ ప్యాకెట్లు మరియు లస్సీలు పంపిణీ చేశారు.

ఈ సందర్భంగా మాట్లాడుతూ, తాను సంపాదించిన సంపాదనలో ఎంతో కొంత పేదలకు ఉపయోగపడే విధంగా ఖర్చు చేయాలని ఎప్పుడూ భావించేది బిర్రం వెంకటేశ్వరావు అని, అదే సేవా భావాన్ని కుటుంబ సభ్యులు కొనసాగిస్తున్నారని తెలిపారు. ఎండలో కష్టపడి పని చేస్తున్న కార్మికులకు చల్లని మజ్జిగ, లస్సీలు అందించడంతో వారు ఆనందం వ్యక్తం చేస్తూ హేమశ్రీని మనస్ఫూర్తిగా ఆశీర్వదించారు.

ఇలాంటి పుట్టినరోజులు మరెన్నో జరుపుకోవాలని, సమాజానికి ఉపయోగపడే సేవా కార్యక్రమాలు ఇంకా ఎక్కువగా చేయాలని, హేమశ్రీ ఉన్నత చదువులు చదివి జీవితంలో ఉన్నత స్థాయికి చేరుకోవాలని, ఎల్లప్పుడూ ఆరోగ్యంగా ఆనందంగా ఉండాలని కార్మికులు ఆశీర్వదించారు. పుట్టినరోజులను కేవలం వేడుకలకే పరిమితం చేయకుండా సేవా కార్యక్రమాల ద్వారా సమాజానికి సందేశం ఇవ్వడం అభినందనీయమని గ్రామ ప్రజలు కొనియాడారు.



# ముస్త్యాలలో వైభవంగా రేణుక ఎల్లమ్మ కళ్యాణం

- ప్రత్యేక పూజల్లో పాల్గొన్న ఎమ్మెల్యే పల్లా రాజేశ్వర్ రెడ్డి

**జనగామ మే 19(డిడి 9 వార్త ) బ్యూరో**

జనగామ నియోజకవర్గం చేర్యాల మండలం ముస్త్యాల గ్రామంలో శ్రీ రేణుక ఎల్లమ్మ అమ్మవారి జాతర, కళ్యాణ మహోత్సవం మంగళవారం భక్తి శ్రద్ధల మధ్య వైభవంగా నిర్వహించారు. ఈ వేడుకలకు జనగామ నియోజకవర్గ ఎమ్మెల్యే పల్లా రాజేశ్వర్ రెడ్డి ముఖ్య అతిథిగా హాజరయ్యారు.

ఈ సందర్భంగా గ్రామస్తులు, ఆలయ కమిటీ నిర్వాహకులు ఎమ్మెల్యేకు ఘన స్వాగతం పలికారు. అనంతరం ఎమ్మెల్యే గారు అమ్మవారిని దర్శించుకుని, అర్చకుల వేదమంత్రాల నడుమ నిర్వహించిన ప్రత్యేక పూజల్లో పాల్గొన్నారు.

జాతరకు పరిసర గ్రామాల నుంచి భారీ సంఖ్యలో భక్తులు తరలివచ్చి ముస్త్యాల గ్రామం సందడిగా మారింది. భక్తుల రద్దీతో ఆలయ పరిసరాలు కళకళలాడాయి.

ఈ సందర్భంగా ఎమ్మెల్యే పల్లా రాజేశ్వర్ రెడ్డి మాట్లాడుతూ, రేణుక ఎల్లమ్మ తల్లి ఆశీస్సులు గ్రామ ప్రజలందరిపై ఎల్లప్పుడూ ఉండాలని ఆకాంక్షించారు. గ్రామస్తులు ఆయురారోగ్యాలతో, సుఖసంతోషాలతో జీవించాలని, పాడిపంటలు సమృద్ధిగా పండాలని అమ్మవారిని ప్రార్థించినట్లు తెలిపారు.



# చింతిర్యాలలో తాగునీటి సమస్య పరిష్కారం

- రూ. 5 లక్షల నిధులతో రెండు బోరుబావుల మంజూరు
- వెంటనే స్పందించిన ఎమ్మెల్యే పాయం వెంకటేశ్వర్లు
- కృతజ్ఞతలు తెలిపిన సర్పంచ్ ఏనిక ఉషారాణి, గ్రామ ప్రజలు

**అశ్వాపురం , మే 19 డిడి9 వార్త**

చింతిర్యాల పంచాయతీ పరిధిలో గత కొంతకాలంగా వేధిస్తున్న తాగునీటి సమస్యకు పరిష్కారం లభించింది. గ్రామంలో నెలకొన్న నీటి ఎద్దడి పై చింతిర్యాల సర్పంచ్ శ్రీమతి ఏనిక ఉషారాణి స్థానిక శాసనసభ్యులు గౌరవశ్రీ పాయం వెంకటేశ్వర్లు గారి దృష్టికి తీసుకెళ్లారు. గ్రామ ప్రజలు తాగునీటి కోసం పడుతున్న ఇబ్బందులను ఆమె ఎమ్మెల్యేకు వివరించారు.

సర్పంచ్ వినతిపై ఎమ్మెల్యే పాయం వెంకటేశ్వర్లు తక్షణమే సానుకూలంగా స్పందించారు. సమస్య తీవ్రతను గుర్తించి, అత్యవసరంగా రూ. 5,00,000/ (ఐదు లక్షల రూపాయల) ప్రత్యేక నిధులను మంజూరు చేశారు. ఈ నిధులతో చింతిర్యాల పంచాయతీ పరిధిలో రెండు కొత్త నీటి బోరుబావుల ఏర్పాటుకు నిధులు కేటాయించారు. ఇందులో భాగంగా చింతిర్యాల ప్రధాన గ్రామంలో ఒకటి, అలాగే కట్టంవారిగూడెంలో మరొక బోరుబావిని ఏర్పాటు చేయనున్నారు.

తాగునీటి సమస్యపై సమాచారం అందిన వెంటనే స్పందించి, నిధులు మంజూరు చేసినందుకు గాను చింతిర్యాల సర్పంచ్ ఏనిక ఉషారాణి, పంచాయతీ పాలకవర్గం మరియు గ్రామ ప్రజలు ఎమ్మెల్యే పాయం వెంకటేశ్వర్లు గారికి ప్రత్యేక కృతజ్ఞతలు మరియు ధన్యవాదాలు తెలియజేశారు. ఈ బోరుబావుల ఏర్పాటుతో తమ నీటి కష్టాలు తీరనున్నాయని స్థానికులు హర్షం వ్యక్తం చేస్తున్నారు.



# సాంకేతిక విద్యతోనే ఉజ్వల భవిష్యత్తు..

**చర్ల, మే 19 (డిడి 9 వార్త)**

చర్ల మండల కేంద్రంలోని రాహుల్ విజ్ఞాన్ విద్యాలయం లో గత నెల ఏప్రిల్ 26 నుండి నిర్వహించిన ఉచిత వేసవి కంప్యూటర్ శిక్షణ, కుట్టు శిక్షణా తరగతుల ముగింపు వేడుకలను మంగళవారం నిర్వహించారు. ఈ కార్యక్రమానికి మండల విద్యా శాఖ అధికారి పరిటాల వెంకటరమణ ముఖ్య అతిథిగా విచ్చేశారు. శిక్షణ పూర్తి చేసుకున్న అభ్యర్థులకు సర్టిఫికెట్లు పంపిణీ చేసిన అనంతరం ఆయన మాట్లాడుతూ సాంకేతిక విద్యతోనే ఉజ్వల భవిష్యత్తు అని, ప్రస్తుత కాలంలో కంప్యూటర్ పరిజ్ఞానం ప్రతి విద్యార్థికి కనీస అవసరమన్నారు. రాహుల్ విజ్ఞాన్ విద్యాలయం ఈ వేసవి సెలవులను సద్వినియోగం చేస్తూ,విద్యార్థులకు కంప్యూటర్ బేసిక్స్, ఎమ్మెస్ ఆఫీస్, పవర్ పాయింట్ తో పాటు అత్యాధునిక ఆర్టిఫిషియల్ ఇంటెలిజెన్స్ (ఏఐ) పై కూడా ప్రాథమిక అవగాహన కల్పించడం చాలా అభినందనీయం అని అన్నారు. అదేవిధంగా మహిళలు ఆర్థికంగా ఎదగడానికి కుట్టు శిక్షణ ఒక అద్భుతమైన అవకాశం అని, ఈ ఉచిత శిక్షణ ద్వారా మహిళలు స్వయం ఉపాధి పొంది వారి కుటుంబాలు ఆర్థికంగా దోహదపడుతుందన్నారు. చర్ల లాంటి వెనుకబడిన ప్రాంతంలో విద్యా ప్రమాణాలను పెంచడంతో పాటు,ఆధునిక కంప్యూటర్ ల్యాబ్ సౌకర్యాన్ని కల్పించి ,ఉచిత వేసవి శిక్షణా తరగతులను ఏర్పాటు చేయడం గొప్ప విషయమని, రాహుల్ విజ్ఞాన్ విద్యాలయం యాజమాన్యం డాక్టర్ డి.ఎన్. కుమార్, డాక్టర్ ప్రతిభ లకు ఈ సందర్భంగా ప్రత్యేక అభినందనలు తెలియజేశారు. ఈ కార్యక్రమంలో పాఠశాల యాజమాన్యం, ఉపాధ్యాయ బృందం, విద్యార్థులు, మహిళలు పాల్గొన్నారు....

# రోడ్డు బాగుచేయమంటే బెదిరింపులా

- **ప్రజా సమస్యలపై బీఆర్ఎస్ నిరంతర పోరాటం**
- **రాళ్లగూడా రోడ్డు పనులు వెంటనే పూర్తి చేయాలని డిమాండ్**
- **ఎవరి బెదిరింపులకు భయపడమని బీఆర్ఎస్ నేతల స్పష్టం**

**రాజేంద్రనగర్,మే 19 డిడి 9 వార్త**

రాళ్లగూడా రోడ్డు నిర్మాణ పనుల్లో జరుగుతున్న జాప్యాన్ని వెంటనే నివారించి పనులను త్వరితగతిన పూర్తి చేయాలని బీఆర్ఎస్ నాయకులు డిమాండ్ చేశారు.ఈ మేరకు మంగళవారం బీఆర్ఎస్ జిల్లా కార్యాలయంలో 118 డివిజన్ అధ్యక్షుడు కొలను ప్రదీప్ రెడ్డి ఆధ్వర్యంలో మీడియా సమావేశం నిర్వహించారు. రాళ్లగూడా రోడ్డు పనులను త్వరగా పూర్తి చేయాలని మాజీ మంత్రి సబితా ఇంద్రారెడ్డి అధికారులను సూచించిన నేపథ్యంలో కొందరు కాంగ్రెస్ నాయకులు చేసిన వ్యాఖ్యలను బీఆర్ఎస్ నాయకులు తీవ్రంగా ఖండించారు.ఈ సందర్భంగా కొలను ప్రదీప్ రెడ్డి,రాచమల్ల జయసింహ,చిన్నగుండు రాజేందర్ లు మాట్లాడుతూ.. ప్రజల సమస్యలను ప్రశ్నించడం ప్రజాప్రతినిధుల బాధ్యత అని అన్నారు. ప్రజల తరఫున మాట్లాడే నాయకులను లక్ష్యంగా చేసుకుని విమర్శించడం సరికాదని పేర్కొన్నారు.ప్రజా సమస్యల పరిష్కారంలో రాజకీయాలకు అతీతంగా పని చేయాల్సిన అవసరం ఉందన్నారు. ప్రజల ఇబ్బందులను రాజకీయ ప్రయోజనాలకు ఉపయోగించుకోవడం మానుకోవాలని సూచించారు. బీఆర్ఎస్ పార్టీ ఎల్లప్పుడూ ప్రజా సమస్యలపై పోరాటం చేస్తూనే ఉంటుందని స్పష్టం చేశారు.ఎవరి బెదిరింపులకు భయపడబోమని,అధికార పార్టీ చేసే ప్రతి తప్పిదాన్ని ప్రజాక్షేత్రంలో ఎండగడతామని హెచ్చరించారు.వచ్చే ఎన్నికల్లో బీఆర్ఎస్ అభ్యర్థి కార్తిక్ రెడ్డి విజయం ఖాయమని ధీమా వ్యక్తం చేశారు. బీఆర్ఎస్ శంషాబాద్ సీనియర్ నాయకులు చిలకమర్రి పరందాములు, రాచమల్ల రమేష్, గుంటి చరణ్,హనుమంతు ముదిరాజ్,పరమేష్‌తో పాటు యువ నాయకులు రాచమల్ల కార్తిక్,బక్క శ్రీకాంత్, వేణు గౌడ్ తదితరులు ఈ సమావేశములో పాల్గొన్నారు.







# వలస గిరిజనేతరులు ఏజెన్సీ నుండి వెళ్ళిపోవాలి...

- **ఆదివాసీల జోలికి వస్తే ఊరుకునేది లేదు...**
- **ఆదివాసీ పైన దాడి చేసిన వలస గిరిజనేతరుడి పైన క్రిమినల్ కేసులు పెట్టాలి..**
- **ప్రభుత్వాన్ని డిమాండ్ చేసిన ఆదివాసీ నవనిర్మాణ సేన రాష్ట్ర అధ్యక్షులు కొర్స నర్సింహా మూర్తి...**
- **ఎల్ టి ఆర్ చట్టాన్ని అమలు చేయాలి.. Gsp రాష్ట్ర కార్యదర్శి పూనెం సాయి .**

**మే19 డిడి 9 వార్త వెంకటాపురం.**

తలండి రాంబాబు పైన జరిగిన దాడి యావత్తు ఆదివాసీ జాతి పైన జరిగిన దాడి గా ఆదివాసీ నవనిర్మాణ సేన రాష్ట్ర అధ్యక్షులు కొర్స నర్సింహా మూర్తి పేర్కొన్నారు.. వెంకటాపురం గ్రామానికి చెందిన తలండి రాంబాబు అనే ఆదివాసీ ఇంట్లోకి పట్టపగలే వెళ్లి వలస గిరిజనేతరుడి అనుచరులు రాంబాబు పైన తన కూతుర్ల పైన ఆదివారం దాడి చేసినట్లు బాధితులు చెప్పినట్టు నర్సింహా మూర్తి తెలిపారు. ఆదివారం సెలవు రోజు అని భావించి పక్క పథకం ప్రకారం ఆదివాసీల పైన దౌర్జన్యం చేసి దాడి చేయడం హేయమైన చర్య అన్నారు. ఆదివాసీ కుటుంబం పైన జరిగిన దాడిని ఖండిస్తూ ఆదివాసీ నవనిర్మాణ సేన ఆధ్వర్యంలో మంగళవారం మూడు వందల మంది తో ప్రధాన రహదారి పై ర్యాలీ నిర్వహించి రహదారి పై బైఠాయించి . భారీ రాస్తారోకో నిర్వహించారు. రెండు కిలోమీటర్ల మేర వాహనాలు నిలిపోయాయి. సీఐ ముత్యం రమేష్,ఎస్సై కొప్పుల తిరుపతిరావు అక్కడికి చేరుకొని నిరసన కారులకు సర్ది చెప్పే ప్రయత్నం చేసిన వినకపోవడం తో ఎమ్మార్వో వేణుగోపాల్, ఎంపీడీఓ జుమ్మి లాల్ వచ్చి సమస్య తెలుసుకొన్నారు. వలస గిరిజనేతరుడు కబ్జా చేసిన ప్రభుత్వ భూమిని రెవిన్యూ డిపార్ట్మెంట్ స్వాధీనం చేసుకోవాలని , ఎల్ టి ఆర్ కేసు నమోదు చేయాలని ఎమ్మార్వోని కోరినారు .అనుమతులు లేని అక్రమ నిర్మాణాలు జరుగుతుంటే మీరు ఏమి చేస్తున్నారని ఎంపీడీఓ జుమ్మి లాల్ ని నిలదీశారు. తలండి రాంబాబు పైన దాడి చేసిన వలస గిరిజనేతరుడి పైన ఎస్సి ఎస్టీ అట్రాసిటీ తో పాటు క్రిమినల్ కేసులు బనాయించాలని పోలీస్ వారిని కోరినారు. గిరిజనుడు అయిన తలండి రాంబాబు ఎటువంటి హాని కలిగించిన మరిన్ని కేసులు పెడతామని, ఇప్పటికే దాడికి పాల్పడ్డ వారి పైన కేసులు పెట్టినట్టు పోలీస్ వారు తెలిపారు. అనంతరం ఆయన మాట్లాడుతూ వలస గిరిజనేతరుడు ఎటువంటి అనుమతులు లేని అక్రమ వ్యాపారాలను తక్షణమే సీజ్ చేయాలని పెద్ద ఎత్తున ఆదివాసీలు నినాదాలు చేశారు. మైదాన ప్రాంతం నుండి వలస వచ్చిన గిరిజనేతరులు ఈ ప్రాంతంలో ఆదివాసీలను దోచుకుంటున్నారని వారు అన్నారు. అక్రమ చొరబాటు దారుల ఆగడాలు రోజు రోజుకు మితి మీరుతున్నాయని అన్నారు. అధికార పార్టీ అండతో మదమెక్కి ఆదివాసీ కుటుంబం పైన దాడికి తెగపడ్డారని మండిపడ్డారు. 1970 తర్వాత ఏజెన్సీ కి వలస వచ్చిన గిరిజనేతరులను గుర్తించి తమ ప్రాంతాలకు ప్రభుత్వం పంపించాలని ప్రభుత్వాన్ని కోరినారు. వలస ఆదివాసీల వల్ల ఐదో షెడ్యూల్ ప్రమాదం లో పడినట్టు ఆయన ఆందోళన వ్యక్తం చేశారు. 1/70 చట్టాన్ని పటిష్టంగా అమలు చేయాలని జి ఎస్పీ రాష్ట్ర కార్యదర్శి పూనెం సాయి ప్రభుత్వాన్ని కోరినారు. వలస గిరిజనేతరులు స్థానిక ఆదివాసీల పైన పెత్తనం చెలయిస్తున్నారని మండిపడ్డారు. వలస వాదులు ఏజెన్సీ వదిలి వెళ్లిపోవాలని అన్నారు. రాజకీయ పార్టీల అండతో వలసవాదులు రెచ్చిపోతున్నారని అన్నారు. ఈ కార్యక్రమంలో ఏ.ఎన్.ఎస్ జిల్లా నాయకులు కుంజ మహేష్, జి ఎస్పీ జిల్లా అధ్యక్షులు పూనెం ప్రతాప్, వాజేడు మండల అధ్యక్షులు మొడెం బి నాగరాజు, వాసం నారాయణ, ఇర్ప బాబు, శివ, మండల నాయకులు ఉపసర్పంచ్ కంతి శంకర్,బి పాయం కిరణ్, మహిళా నాయకులు ముర్రం రామలక్ష్మి, పద్మ, రెండు మండలాల ఆదివాసీలు పాల్గొన్నారు..

# రామగుండం నగరాన్ని అద్భుత నగరంగా తీర్చిదిద్దుతాం : ఎమ్మెల్యే రాజ్ ఠాకూర్

- **రూ.7.30 కోట్ల అభివృద్ధి పనులకు శంకుస్థాపన – మౌలిక వసతులపై ప్రత్యేక దృష్టి**

**పెద్దపల్లి బ్యూరో, మే 19 (డిడి9 వార్త):**

రామగుండం నగరం విద్య, వైద్యం, ఉపాధి కల్పన కేంద్రంగా వేగంగా అభివృద్ధి చెందుతున్నదని రామగుండం ఎమ్మెల్యే రాజ్ ఠాకూర్ మక్కన్ సింగ్ అన్నారు. రామగుండం నగర పాలక సంస్థ ఆధ్వర్యంలో 31, 32, 33, 35, 36, 37, 38, 39, 40, 43, 44, 45, 50, 53, 55, 60 డివిజన్లలో డీఎంఎఫ్‌టీ నిధులతో రూ.7.30 కోట్ల వ్యయంతో చేపట్టనున్న పలు అభివృద్ధి పనులకు మేడిపల్లి రోడ్డులో నిర్వహించిన కార్యక్రమంలో మేయర్ మహంకాళి స్వామి తో కలిసి శిలాఫలకాలను ఆవిష్కరించి శంకుస్థాపన చేశారు.ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ.... రామగుండం తెలంగాణలోనే అద్భుత నగరంగా రూపుదిద్దుకుంటోందన్నారు. ఓపెన్‌కాస్ట్ ప్రభావంతో మేడిపల్లి ప్రాంతం కోల్పోయిన వైభవాన్ని తిరిగి తీసుకురావడానికి కృషి చేస్తున్నామని తెలిపారు. విశాల రహదారులు, అన్ని మౌలిక వసతులతో పాటు మూతపడిన ఓపెన్‌కాస్ట్ ప్రాంతంలో పంపింగ్ స్టోరేజ్ ఆధారిత విద్యుత్ ఉత్పత్తి పరిశ్రమను సింగరేణి ద్వారా ఏర్పాటు చేయనున్నట్లు వెల్లడించారు.ఈ ప్రాంత భూములకు భవిష్యత్తులో మరింత డిమాండ్ పెరిగి ఉపాధి అవకాశాలు విస్తరిస్తాయని అన్నారు. డబుల్ బెడ్‌రూం ఇండ్లకు రూ.10 కోట్లతో సకల సదుపాయాలు కల్పించి వినియోగంలోకి తీసుకువచ్చామని, పీకే రామయ్య కాలనీలో కూడా విశాల రహదారులు, మౌలిక వసతులు ఏర్పాటు చేశామని పేర్కొన్నారు.రామగుండం అభివృద్ధికి రాష్ట్ర ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి, మంత్రులు, అధికారులు పూర్తి సహకారం అందిస్తున్నారని అన్నారు. త్వరలో ప్రతి కుటుంబానికి రూ.5 లక్షల బీమా పథకం అమలు చేయనున్నట్లు తెలిపారు. అర్హులందరికీ చేయూత పింఛన్లు అందిస్తామని, ఇల్లు లేని ప్రతి పేద కుటుంబానికి స్వంత ఇంటి కల నెరవేరుస్తామని హామీ ఇచ్చారు. మేయర్ మహంకాళి స్వామి మాట్లాడుతూ...గతంలో సీఎస్ఆర్ నిధులు ఇతర ప్రాంతాలకు తరలిపోయినా పట్టించుకోలేదని, ఎమ్మెల్యే రాజ్ ఠాకూర్ ఎన్నికైన తర్వాత ఈ ప్రాంత అభివృద్ధికి ప్రత్యేకంగా నిధులు తీసుకువస్తున్నారని తెలిపారు. భూనిర్వాసితులు, పేదలకు న్యాయం చేయాలనే ఆలోచనతో ఎమ్మెల్యే పనిచేస్తున్నారని పేర్కొన్నారు. అదేవిధంగా డీఎంఎఫ్‌టీ నిధులతో రూ.1.80 కోట్ల వ్యయంతో 30వ డివిజన్‌లో పవర్ హౌస్ నుంచి మజీద్ టర్నింగ్ వరకు పాత ఏసీ పైప్‌లైన్ తొలగించి కొత్త పైప్‌లైన్ వేసే పనులకు కూడా ఎమ్మెల్యే, మేయర్ కలిసి శంకుస్థాపన చేశారు.ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ.... రామగుండం భవిష్యత్తులో ప్రధాన కేంద్రంగా మారబోతోందని, విద్యుత్ కర్మాగారాలు, ఇంటిగ్రేటెడ్ స్కూల్స్, ప్రభుత్వ భవనాలు, రహదారులు వంటి భారీ ప్రాజెక్టులు త్వరలో రూపుదిద్దుకోనున్నాయని తెలిపారు. రాబోయే రెండేళ్లలో అన్ని అభివృద్ధి పనులు పూర్తి చేసి రామగుండాన్ని అద్భుత నగరంగా తీర్చిదిద్దుతామని అన్నారు. ఈ కార్యక్రమాల్లో డిప్యూటీ మేయర్ పాతపెల్లి ఎల్లయ్య, అదనపు కలెక్టర్ (స్థానిక సంస్థలు) మరియు కమిషనర్ జె. అరుణశ్రీ, ఎస్ఈ గురువీర, స్థానిక కార్పొరేటర్లు, అధికారులు, నాయకులు తదితరులు పాల్గొన్నారు.





బుధవారం
20-05-2026
DD9 Vaartha
DD9 వార్త
8

# నడిరోడ్డుపై ప్రసవం

- **తల్లి బిడ్డను కాపాడిన నార్సింగి ట్రాఫిక్ పోలీస్ కానిస్టేబుల్ అబ్బాస్ అలీ**





**రాజేంద్రనగర్ మే 19 డిడి 9 వార్త**

నార్సింగి సర్కిల్ పరిధిలో హృదయాన్ని కదిలించే ఘటన చోటు చేసుకుంది. బతుకుదెరువు కోసం బిహార్ రాష్ట్రం నుంచి వచ్చి ఓ నిర్మాణ సంస్థలో పనిచేస్తూ అక్కడే నివాసం ఉంటున్న గర్భవతి అయిన ఓ మహిళ "టీ గ్రిల్"సమీపంలో రోడ్డుపై నడుచుకుంటూ వెళ్తుండగా అకస్మాత్తుగా ప్రసవ వేదనకు గురై నడిరోడ్డుపైనే పండంటి మగబిడ్డకు జన్మనిచ్చింది.ఈ ఘటనను గమనించిన వాహనదారులు వెంటనే అక్కడే విధుల్లో ఉన్న నార్సింగి ట్రాఫిక్ పోలీస్ శాఖకు చెందిన హెడ్ కానిస్టేబుల్ ఎం.డి.అబ్బాస్ అలీ (HG1353)కు సమాచారం అందించారు. వెంటనే స్పందించిన అబ్బాస్ అలీ ఘటనాస్థలికి చేరుకుని పరిస్థితిని పరిశీలించి 108 అంబులెన్స్ సిబ్బందికి సమాచారం ఇచ్చారు. అనంతరం తల్లి,బిడ్డను క్షేమంగా ప్రభుత్వ ఆసుపత్రికి తరలించి చికిత్స అందేలా చర్యలు తీసుకున్నారు. ప్రస్తుతం తల్లి,బిడ్డ ఇద్దరూ ఆరోగ్యంగా ఉన్నట్లు సమాచారం.సమయస్ఫూర్తితో స్పందించి మానవత్వం చాటిన ట్రాఫిక్ పోలీస్ కానిస్టేబుల్ అబ్బాస్ అలీపై స్థానికులు,నెటిజన్లు ప్రశంసల జల్లు కురిపిస్తున్నారు. ఘటనకు సంబంధించిన పూర్తి వివరాలు తెలియాల్సి ఉంది.

# రామగుండం ఏరియా–1లో క్వార్టర్ కౌన్సిలింగ్ నిర్వహణ

- **ఉద్యోగులకు పారదర్శకంగా క్వార్టర్ల కేటాయింపు**

**పెద్దపల్లి బ్యూరో, మే 19 (డిడి9 వార్త):**

రామగుండం రీజియన్‌లో విధులు నిర్వహిస్తున్న మంత్లీ రేటెడ్ ఉద్యోగుల కోసం ఆర్‌సీఓఏ క్లబ్‌లో క్వార్టర్ కౌన్సిలింగ్ నిర్వహించారు. ఈ కార్యక్రమానికి క్వార్టర్ అలాట్‌మెంట్ కమిటీ ప్రతినిధిగా ఆర్జీ–1 పర్సనల్ మేనేజర్ రవీందర్ రెడ్డి హాజరై కౌన్సిలింగ్ నిర్వహించారు.

ఈ కౌన్సిలింగ్‌లో డి, టీ-2, ఎమ్‌డీ, ఎస్‌టీ-2 క్వార్టర్లకు సంబంధించిన ఐబీ కాలనీ, శారదానగర్, బస్టాండ్ కాలనీ, జీఎం ఆఫీస్ కాలనీ, పవర్ హౌస్ కాలనీ, జవహర్‌నగర్, తిలక్‌నగర్ ప్రాంతాల్లోని 38 చేంజ్ ఆఫ్ క్వార్టర్స్‌కు గాను 49 క్వార్టర్లు అందుబాటులో ఉంచగా, దరఖాస్తు చేసుకున్న వారిలో 10 మంది ఎంపికైనట్లు అధికారులు తెలిపారు.

అలాగే రెగ్యులర్ కౌన్సిలింగ్‌లో మొత్తం 329 క్వార్టర్లకు 163 మంది దరఖాస్తు చేసుకోగా, అందులో 8 మందికి మాత్రమే



అధికారుల సమక్షంలో పూర్తి పారదర్శకంగా క్వార్టర్లను కేటాయించారు. ఈ కార్యక్రమంలో పర్సనల్ మేనేజర్ రవీందర్ రెడ్డి, సీనియర్ పీవో ఫిరోజ్ ఖాన్, సంక్షేమాధికారి నిహాల్ సాయి, ఆఫీస్ పీవో దేవచారి, సీనియర్ అసిస్టెంట్ వెంకటేష్, సెక్యూరిటీ సిబ్బంది తిరుపతి, శ్రీకాంత్, సాయినాథ్ తదితరులు పాల్గొన్నారు.

# ముఖ్యమంత్రి సహాయనిధి పేదలకు వరం

- **అర్హులైన ప్రతి ఒక్కరూ సంక్షేమ పథకాలు సద్వినియోగం చేసుకోవాలి**
- **రూ.3 లక్షల చెక్కులు లబ్ధిదారులకు అందజేసిన ఎమ్మెల్యే టి.ప్రకాష్ గౌడ్**




**రాజేంద్రనగర్ మే 19 డిడి 9 వార్త**

ప్రభుత్వం అమలు చేస్తున్న సంక్షేమ పథకాలను అర్హులైన ప్రతి ఒక్కరు సద్వినియోగం చేసుకోవాలని ఎమ్మెల్యే ప్రకాష్ గౌడ్ అన్నారు. శంషాబాద్ మండల కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకుడు కే. చంద్రారెడ్డి ఆధ్వర్యంలో మంగళవారం ముఖ్యమంత్రి సహాయనిధి చెక్కుల పంపిణీ కార్యక్రమాన్ని ఎమ్మెల్యే నివాసం వద్ద నిర్వహించారు.

రూ.3 లక్షల విలువైన చెక్కులను పలు గ్రామాలకు చెందిన లబ్ధిదారులకు ఎమ్మెల్యే ప్రకాష్ గౌడ్ అందజేశారు.

**సీఎం సహాయనిధి లబ్ధిదారులు వీరే**

కవ్వగూడకు చెందిన కాటి ఆదిత్యకు రూ.47 వేల, పాలమాకుల సమీన్ బేగంకు రూ.34 వేల,పెద్ద షాపూర్‌కు చెందిన వడ్డెమోని రాజుకు రూ.19,500,అల్లికోల్ తాండకు చెందిన జాటావత్ సంగీతకు రూ.31 వేల, సుల్తాన్‌పల్లికి చెందిన ఎలకిచర్ల రఘుపతి రెడ్డికి రూ.60 వేల, హామీదుల్లా నగర్‌కు చెందిన వట్టెల గణేష్ యాదవ్‌కు రూ.60 వేల,పిల్లోనిగూడకు చెందిన కిష్టమొల్ల సిద్దయ్యకు రూ.32 వేల,కాచారానికి చెందిన చాకలి మంజులకు రూ.15 వేల,తశల సునీతకు రూ.18 వేల చెక్కులు అందజేశారు.ఈ సందర్భంగా ఎమ్మెల్యే ప్రకాష్ గౌడ్ మాట్లాడుతూ..ముఖ్యమంత్రి సహాయనిధి నిరుపేద కుటుంబాలకు ఒక వరమని, అర్హులైన ప్రతి ఒక్కరూ ఈ పథకాన్ని వినియోగించుకోవాలని కోరారు.ప్రజల సంక్షేమమే తమ ప్రభుత్వ ధ్యేయమని తెలిపారు.చెక్కులు అందుకున్న లబ్ధిదారులు ఎమ్మెల్యేకు కృతజ్ఞతలు తెలిపారు.ఈ కార్యక్రమంలో మండల పార్టీ ప్రధాన కార్యదర్శి చిలుకమర్రి మహేందర్ ముదిరాజ్, సర్పంచులు ప్రభాకర్ గౌడ్, బాలు ముదిరాజ్,పి. నరసింహ,నార్సింగి మార్కెట్ డైరెక్టర్ శ్రీకాంత్ గౌడ్, ఉపసర్పంచులు దండు శివ, పి.శ్రీశైలం,మాజీ సర్పంచులు దండు ఇస్తారి,సతీష్ యాదవ్,కర్రె నరసింహ, బిక్షపతి,జగన్ గౌడ్,వార్డు సభ్యులు మహేష్,రాజుగౌడ్, సిద్దిక్,శివ,జర్కి రమేష్ పాల్గొన్నారు.



# తీర్పునిచ్చిన ఖని అసిస్టెంట్ సెషన్స్ జడ్జి జీవన్ సూరజ్ సింగ్

- **హత్యాయత్నం కేసు లో నిందుతుడికి 4 యేండ్ల జైలు శిక్ష ₹11 వేల జరిమానా.**

**డిడి9వార్త / రామగుండం మే 20:**

మద్యం షాపులో గలాటా సృష్టించిన వారిని వారించిన పులిరాజు పై ,అడ్డుకున్న పారుపల్లి శ్రీనివాస్ పై పగిలిన బీరు సీసా తో దాడి చేసిన కేసులో నిందితుడైన 8 ఇంక్లైన్ కాలనీ కి చెందిన పట్టమరపు దావీదు పై నేరం రుజువు కావటం తో 4 సంవత్సరాల జైలు శిక్ష ,11 వేల రూపాయల జరిమానా విధిస్తూ అసిస్టెంట్ సెషన్స్ కోర్టు జడ్జి జీవన్ సూరజ్

సోమవారం తీర్పు నిచ్చారు. వివరాలు...ప్రాసిక్యూషన్ కథనం ప్రకారం...8 ఇంక్లైన్ కాలనీ లోని ఓ వైన్ షాప్ లో నవంబర్ 29 ,2022 న కాలనీ లో వైన్ షాప్ లో నిందితుడైన దావిదు,కొల్లి రాజు లు మద్యం సేవిస్తూ ,మద్యం సీసా లు ఎత్తి వేస్తూ గలాటా సృష్టిస్తుండగా అక్కడి ఉన్న పులి రాజు వారించాడు.దీంతో కక్ష పెంచుకున్న దావిదు మద్యం షాప్ నుంచి బయటకు వచ్చి పగిలిన బీరుసీసా తో పులిరాజు ఎడమ వైపు మెడ మీద 3 సార్లు పొడిచాడు.అప్పుడే వద్దని వరించిన పిర్యాదు దారుడు పారుపల్లి శ్రీనివాస్ ను సైతం పెదవి పై అదే సీసా తో గాయపర్చాడు.శ్రీనివాస్ పిర్యాదు మేరకు అప్పటి 2 వ టౌన్ సీఐ అఫ్జలుద్దీన్ కేసు నమోదు చేసుకోగా ప్రస్తుత రెండవ టౌన్ సీఐ ప్రసాదరావు,ఆధ్వర్యం లో కోర్ట్ డ్యూటీ ఆఫీసర్ ఎలిగేటి మల్లేశం 11 మంది సాక్షులను కోర్ట్ లో ప్రవేశ పెట్టగా ,సెషన్స్

కోర్ట్ అదనపు పబ్లిక్ ప్రాసెక్యూటర్ చెలికల పద్మజ తన వాదనలు వినిపించగా నిందితుని పై నేరం రుజువు కాగా న్యాయమూర్తి శిక్ష ఖరారు చేస్తూ తీర్పునిచ్చారు. నిందుతుని కి శిక్ష పడటం లో కృషి చేసిన ప్రాసిక్యూషన్ టీమ్ ని ఖని ఏసీపీ మడత రమేష్,సీపీ అంబర్ కిషోర్ ఝా అభినందనలు తెలిపారు.



# సింగరేణి కార్మికుల సమస్యలపై లండన్ రీసెర్చ్ స్కాలర్ హేమ వైష్ణవి అధ్యయనం

- **పని పరిస్థితులు, రక్షణ సౌకర్యాలు, వేతనాలపై కార్మికులతో ముఖాముఖి**

**పెద్దపల్లి బ్యూరో, మే 19 (డిడి9 వార్త):**

సింగరేణిలో పనిచేస్తున్న కాంట్రాక్ట్ మరియు పర్మనెంట్ కార్మికుల పని పరిస్థితులు, ఒప్పందాలు, రక్షణ సౌకర్యాలపై లండన్ రీసెర్చ్ స్కాలర్ హేమ వైష్ణవి అధ్యయనం నిర్వహించారు.

ఈ సందర్భంగా ఆర్జీ3 ఎస్‌ఎంఎస్ ప్లాంట్ వద్ద కాంట్రాక్ట్ కార్మికులతో సమావేశమైన ఆమె, వారి పని విధానాలు, రక్షణ చర్యలు, వేతనాలు, వైద్య సౌకర్యాలు తదితర సమస్యలపై వివరాలు సేకరించారు. కార్మికులు ఎదుర్కొంటున్న ఇబ్బందులను అడిగి తెలుసుకుని వాటిపై సమగ్రంగా అధ్యయనం చేస్తున్నట్లు తెలిపారు.

ఈ కార్యక్రమంలో సింగరేణి కాలరీస్ కాంట్రాక్ట్ వర్కర్స్ యూనియన్ ఐఎఫ్‌టీయూ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి ఏ. వెంకన్న, రాష్ట్ర ఉపాధ్యక్షులు బి. అశోక్, బి. శ్రీనివాస్, రాజన్న, సంపత్, భూమయ్య, అంజి తదితరులు పాల్గొన్నారు.